
సంపుటి 23 సంచిక 101 మే 2017

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



http://www.bapuartcollection.com

**Vahini**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక

తొలి పలుకు – ప్రియ జూలూరు ........................................................................................................ 2

సెక్రటరీ రిపోర్ట్ – వాణి మోటమర్రి ................................................................................................... 3

### కథలు

ఏమి చేయాలి – విజయ చావలి ........................................................................................................ 4

కర్ణాటక సంగీతం – శ్రీ పురందర దాసుల వారి ఆరాధన – గిరిధర్ తిరుమల్లై ................................................ 6

శ్రీ రామునిడి అభిలాష – మల్లిక్ రాచకొండ ........................................................................................ 8

క్యాలెండర్ ........................................................................................................................ 15

### రాజ భాష

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల ........................................................................ 14

### మే నెల ప్రత్యేక దినములు

10 బుద్ధ పౌర్ణిమ

11 శంకర జయంతి

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | అపర్ణ సుసర్ల |


## తొలిపలుకు

ఈస్టర్ సెలవలు అయిపోయాయి. చలి కూడా నేను వస్తున్నానోచ్ అంటూ సరదాగా కితకితలు పెట్టడం మొదలు పెట్టింది. మదర్స్ డే హడావిడి కూడా మొదలయింది. పండగ ఏ సందర్భంగా జరుపుకున్నా, అందులోని ముఖ్యోద్దేశం మాత్రం బంధు మిత్రులతో కలిసి ఆనందంగా గడపడం. మాకు మదర్స్ డే మీద ఏడవ తరగతిలో ఒక వ్యాసం వుండేది. నేను చదివింది తెలుగు మీడియంలో. ఇంగ్లీష్ పాఠాలు అన్నీ తెలుగులో మాకు అర్ధం చెప్పేవారు. మా టీచర్, " మదర్స్ డే ని అచ్చ తెలుగులోకి తర్జుమా చేస్తే అర్ధం వ్యర్ధం అవుతుందర్రా" అని చెప్పి అందరిని నవ్వించారు. ఆ పాఠం విన్నప్పుడు నాకు అసలు అర్ధం కాలేదు ఈ పండుగ పరమార్ధం ఏమిటో. "అమ్మకి నేను ఎందుకు గిఫ్ట్ ఇవ్వాలి? అమ్మ నాకేమిచ్చింది?" అనుకున్నా. ఆ రోజుల్లో మేము మదర్స్ డే, ఫాదర్స్ డే, వాలెంటైన్స్ డే ... ఇలాంటివేమీ జరుపుకునే వాళ్ళం కాదు. ఎప్పుడూ అమ్మకి ఒక గిఫ్ట్ యిచ్చిన పాపాన పోలేదు. ఈ పాశ్చాత్య సంస్కృతిలో జీవించడం మొదలుపెట్టాక కూడా దీని విలువ నాకు తెలియ లేదు. మొదటి సారి మా అబ్బాయి వాడికి నాలుగేళ్ళ వయసులో, మదర్స్ డే పొద్దున్న నాకు టోస్ట్ బెడ్ రూమ్ లోకి తీసుకు వచ్చి 'బ్రేక్ఫాస్ట్ ఇన్ బెడ్' అంటూ చేసిన హడావిడి, వాడి పాకెట్ మనీతో ప్రీ-స్కూల్ లో కొన్న గిఫ్ట్, 'యు ఆర్ ది బెస్టెస్ట్ మం ఆన్ ది ప్లానెట్ ఎర్త్' అని చేసిన గ్రీటింగ్ కార్డు, వీటన్నిటినీ చూసి నాకు కలిగిన ఆనందం చూసాక అర్ధం అయింది నాకు ఈ మదర్స్ డే ప్రాముఖ్యత ఏమిటో. మా అమ్మ నాకోసం చేసిన దానితో పోలిస్తే నేను వాడికోసం చేసిందేమీ లేదనిపించి, అరె నేను అమ్మకి ఎప్పుడూ ఏమీ చెయ్యలేదే అనే మనస్థాపంతో అమ్మకి ఫోన్ చేసి శుభాకంక్షలు చెప్పా. అమ్మకి ఈ పండగ గురించి తెలీదు కనుక, పిల్లలు తమ తల్లికి ప్రేమగా బహుమతులు ఇస్తారు అని కూడా చెప్పా. 'గిఫ్ట్ ఏం కావాలమ్మా' అని అడగబోతుంటే, 'ఇంతకీ మదర్స్ డే అంటే అసలు అర్ధం ఏమిటే' అంది అమ్మ. చిన్నప్పటి పాఠం మర్చిపోయి అచ్చ తెలుగులో తర్జుమా చేసి 'మాతల దినం అమ్మా' అన్నా. ఐతే... ఆ అర్ధం విన్న తరవాత మా అమ్మ ఉద్వేగంగా తన 'దీవెన' లతో పాటు వ్యక్త పరచిన భావ పరంపర మాత్రం మీతో పంచుకోలేకపోతున్నా. ఎందుకంటే అది పూ...ర్తిగా వ్యక్తిగతం! ఇక్కడ ప్రచురణ యోగ్యం ఏ మాత్రం కాదు. దానిని మీ ఊహకు వదిలేస్తున్నా. అప్పటినుంచి ఇప్పటి వరకు ఆ నాటి దీవెనలు మరువలేక మళ్ళీ ఎప్పుడూ అమ్మకి మదర్స్ డే నాడు ఫోన్ చేసే ధైర్యమూ చెయ్యలేదు. బహుమతి ఇచ్చే సాహసమూ చెయ్యలేదు.

వాహిని పాఠకులకు మదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు.


- మీ ప్రియ జూలూరు

### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణీ మోటమర్రి
0418 184 111


ట్రెసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: లక్ష్మి దంతుర్తి
0425 922 259


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: సుబ్బారావు ఇమ్మాన్ని 0433 604 435


### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు
0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
- రవి సీతంరాజు

### UIA మెంబర్స్

మాధవ్ కటికనేని

రాజేష్ అర్వపల్లి

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the combined Secretary's report for the months of Apr / May'17.

STA's 24th Anniversary and Ugadi Sambaralu ended on a high note on 1st April'17 with approximately 800 people in attendance. Ugadi patchhadi was prepared and served to everyone at the hall entrance on a traditional note. Programs by our own local talent comprising of traditional music, dances and skits are remarkable. We are very fortunate to have eager and talented younger generation who come forward to participate unconditionally. Special appreciation to all parent volunteers and teachers of Telugu Badi who spend lot of hours to plan, choreograph and prepare the kids outside school hours for STA programs.

Murali Mohan garu, MP for Rajahmundry, our Chief Guest was falicitated and awarded with "Utthama Parlamentatian" title by Matt Kean, MP, Minister for Innovation and Better Regulation for NSW in the presence of Deputy Council Mr. S.K. Verma from CGI, Geoff Lee - MP, NSW Legislative Assembly representing Parramatta, Jodie McKay - MP, NSW Legislative Assembly representing Strathfield, Dr. Vik from Tony Abbott's office and Presidents from other local Telugu associations.

Paadutha Theeyaga team comprising Nada Priya Nedadurivendi, Hari Priya Marenganti, Ganesh Krovvidi and Parameshwararao Nagavolu entertained the audience with great music.

Padmini Kuppa's Dance was well received and SP Pavan Kumar's Live feed on Indian Media is worth the mention.

STA Executive Committee appreciates the support from all its Sub-Committees viz Telugu Vani, Vahini, WebCommittee, Telugu Badi, Vanitha Mandali, team of Veterans and Sponsors. However, the success of the program is due to you, the Audience. Thank you.

Happy to let you all know that the New Telugu School @ Hornsby was started on 12th March'17 as planned and is going strong with 5 students. May I request you all to spread the word to your friends and rope-in more students?

New Life Members:

- Mr. Sai Sri Kandru
- Mr Raghunath Balusu
- Mrs Afsar Shaik

Upcoming Events:

- Monday, 12th June '17 – Queen's Birthday Long Weekend, STA Vanitha Mandali Initiative – Australia's Biggest Morning Tea, a NSW Cancer Council Fund Raising Event.

We will publish more details through STA Communication channels. Request you all to join the event and take part to raise the funds. All proceeds from this event go to Cancer Council, NSW.

With Best Regards,

Vani Motamarri

Secretary - Telugu Association Inc. Sydney

E: Secretary@sydneytelugu.org

M: 0418 184 111

# ఏమి చేయాలి?

రచన : **శ్రీమతి విజయ వావలి**



స్వగతంలో తొంగి చూస్తే కనిపిస్తుంది గతం.

స్వధర్మాన్ని మార్చి వేస్తే వెలికి వస్తుంది కృత్రిమం.

స్వయంకృషిని పెంచి చూస్తే కలిగిస్తుంది విజయభోగం

స్వరాజ్యాన్ని తరచి చూస్తే కనిపిస్తుంది జనుల త్యాగం

స్వతంత్రాన్ని ప్రశ్నించి చూస్తే వెలుగు దిశకు చైతన్యం

స్వప్రయోజనాల్ని లెక్కించి రాస్తే తిరుగు దశకు నాయకత్వం

స్వచ్ఛ భారత్ కు స్పందించి కదిలితే జనిస్తుంది నవ భారతం

స్వరాల సరాలు కుదిపించి వదిలితే ధ్వనిస్తుంది శ్రావ్య సంగీతం

స్వంతము కావాలంటే తపన, తపస్సు సాధన చేయాలి.

స్వంతన పొందాలంటే అహము, అసూయ మర్దన కావాలి.

✠ ✠ ✠



# సంగీతం – శ్రీ పురందర దాసుల వారి ఆరాధన

*రచన : **డాక్టర్ గిరిధర్ తిరుమలై***

ప్రతి ఏడాది లాగే, 2017 లో కూడా ఫిబ్రవరి నెల రెండవ ఆది వారం నాడు ( కర్ణాటక) సంగీత పితామహ శ్రీ పురందర దాసుల ఆరాధనోత్సవాలను సంగీత రసికులు జరుపుకున్నారు. 2017 లో సిడ్నీ లో 17వ ఆరాధన ఉత్సవాలు జరిగాయి. 2000 లో మొట్టమొదటి ఆరాధన సిడ్నీ మహానగరం లో మొదలైంది.

12-2-17 రోజున పది మంది వాలంటీర్లు మన భారత సాంప్రదాయ ప్రకారం పట్టు చీరలు, పంచలు ధరించి 7:45 AM కు Ermington Community Hall కు వచ్చి, ఎవరెవరి పనులు (hall and stage decoration) with precision చేసి, sound system checking అంతా చేసి 9:15 AM కల్లా కార్యక్రమం మొదలుపెట్టారు. ఇది పిల్లలకు పెద్దలకు చాలా మంచి అనుభూతి - అంటే volunteers వచ్చి తమ తమ పనులను తూచా తప్పక చేశారు.

ప్రతి ఏడాది లాగానే, 2017 ఆరాధన కార్యక్రమ theme was 'వివిధోపచారగళు '( 'వివిధోపచారములు' ). ఆరాధన కార్యక్రమాలు 4 గీతములతో మొదలైంది - శ్రీ గణనాథా, కేరేయ నీరను, కుంద గౌర, పదుమనాభా. ఈ 4 గీతాలు ప్రతి కర్ణాటక సంగీతం విద్యార్థి/విద్యార్థిని కి తప్పకుండ వారి గురువులు నేర్పుతారు - ప్రపంచం లో ఏ మూలన కర్ణాటక సంగీతం నేర్చుకున్నా కూడా. అందాజుగ 30 - 40 సంగీత ప్రియులు ఈ 4 గీతాలను ఒక group లో



పాడడమేకాకుండా ఎందరో audience కూడా వారి వారి కూర్చున్న స్థలం నుండి ఈ 4 గీతాలను పాడి ఆనందానుభూతి అనుభవించారు.

అటు తరువాత నవరత్న మాలిక దేవరనామాలను - 9 దేవరనామాలు - వేణువు, మృదంగం, ఖంజీరా తోటి పెద్దలు, పిల్లలు ఘోష్టి గానం చేశారు. ఇందులో కనీసం 40 మందికి పైగా పాల్గొన్నారు. ఈ 9 దేవరనామాలు ఆరభి, శంకరాభరణం, కళ్యాణి, అఠాణా, సురుటీ, శ్రీ, కానడ, భైరవి మొదలైన రాగాలలో అది, ఖండ చాపు, మిశ్రచాపు తాళాలతో ఏంతో మధురంగా అనుభవించుకొని పాడారు. ఇక్కడ ఒక చిన్న విషయము ఏమిటంటే, అందాజు ఒక 7 నెలలుగా ఈ 9 దేవరనామాలు నెలకు ఒక సారి అందరు కలిసి సాధన చేశారు. ఇలా చెయ్యడం వల్లనే శృతి, tempo of rendition, awareness of interludes, ఆయా దేవరనామాలను ఆయా రాగం మరియు తాళం లో synchronised పాడటం వీలుపడింది. మరొక విషయం ఏమిటంటే introductory speech మొదలైన items ఏమీ లేవు.

అటు తరువాత బాల బాలికలు అందాజుగ ఒక ఎనిమిది బృందాలుగా వారి గురువుల ద్వారా నేర్చుకున్న దేవరనామాలను శ్రద్ధ తోటి పాడి శ్రీ పురందర దాసుల వారికి తమ నివాళులు అంద చేసుకున్నారు. వారు గణపతి, కృష్ణ, రాముడు మొదలైన దేవుళ్ళ పై చక్కటి దేవరనామాలను ఎంచక్కగా నయన, శ్రవణానందకరంగా పాడి వారి వారి గురువర్యులకు కూడా మంచి పేరు సంపాదించారు.

అటు తరువాత Vishwa Hindu Parishat వారి representative వారి కార్యక్రమాలు, అందువలన మన పిల్లలకు పెద్దలకు కలిగే అనుభూతులను గురించి చాలా బాగా మాట్లాడారు. అటు తరువాత seniors main theme ('vividhopachara') ఒక సంగీత రూపాకం లో మనకు పాడి వినిపించారు. పరమాత్ముని కి మేలుకొలుపు దేవరనామము ద్వారా మొదలై, ఆరతి, మానసిక ఆరాధనా, ధూప దీప నైవేద్యం, తాంబూల వినియోగం, పవ్వళించడం మొదలైన విషయాల వున్న దేవరామాలను ఏంటో మధురంగా పాడారు.

ఇది ఇలా ఉండగా అప్పుడప్పుడు శ్రీ అన్నమాచార్య జయంతి గురించి, త్యాగరాజ ఆరాధనా గురించి, Youth Sangeetha mela గురించి ఆయా group representatives ముందు రానున్న కార్యక్రమాలను గురించి ముఖ్యమైన విషయాలను మనందరికీ తెలియజేసారు.

శ్రీ పురందర దాసుల వారు అందాజుగ 450,000 రచనలు రచించారు. అందులో ఎన్నో దేవరణామాలు, ఎన్నెన్నో సులాదులు, మరిఎన్నెన్నో ఉగాభోగాలు ఉన్నప్పటికీ ఈ రోజులలో మనకు కేవలం 300 కు తక్కువ రచనలు వినగలుగుతున్నాము. ఇలాంటి ఆరాధన మహోత్సవాలు ప్రపంచం నలుమూలల కాకుండా కొత్త కొత్త రచనలు, ఉగాభోగాలను సంగీత విద్యార్థులు నేర్చుకొని మనకందరికి అందించుతూ వున్నారు.


Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

ప్రతి ఏడాది మన సిడ్నీ నగరంలో జరిగే దాసులవారి ఆరాధన మహోత్సవాలకు ఒక specific theme అంటూ ఉంటుంది. ఆ specific theme , ప్రతి ఏడాది వేర్వేరుగా ఉండడం మన పురజనుల సలహాలే ముఖ్య కారణం. పొతే, అసలు challenge ఏమిటంటే,ఆ theme కు తగ్గట్టు శ్రీ దాసులా వారి రచనలను పురందర దాసుల committee, various పుస్తకాల ద్వారా , సంగీత విద్వాంసుల ద్వారా, ఒక్కొక్క సారి Internet నుండి వెతికి relevant దేవరనామాలను పాడు వారికి అందించి ఆరాధన లో పాడేందుకు ఏర్పాట్లు చేయడము వగైరాలు ప్రతి ఏడాది జరుగుతూనే ఉంటుంది

ఈ క్రింద youtube links ద్వారా మీకు ఆరాధన sample తెలుసుకోవచ్చు

https://www.youtube.com/watch?v=xRpZGf6c7H0

https://www.youtube.com/watch?v=_SFzkO04Oxs

ఈ ఆరాధన కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే.

ఆరాధన కార్యక్రమాల తరువాత కర్ణాటక రాజ్యపు పద్ధతిలో ప్రసాదాన్నీ కార్యక్రమానికి వారందరికీ serve చేయడం జరుగుతుంది. అటు తరువాత జనాల బాతాఖానీ లతోటి ఆ ఏడాది ఆరాధన కార్యక్రమము ముగింపవుతుంది.

ఇప్పటికి సెలవు.


తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

# శ్రీ రాముడి అభిలాష

*రచన : **మల్లికార్జున రావు రాచకొండ***

శ్రీ రాముడు రావణుని వధించి పద్నాలుగేళ్ళ వనవాసం తర్వాత, సీతా లక్ష్మణ, సుగ్రీవ, విభీషణ, హనుమదాదులతో కలిసి పుష్పక విమానం మీద తిరిగి అయోధ్య వచ్చాడు. నందిగ్రామంనుంచే రాజ్య వ్యవహారాలు నడుపుతూ, తపస్విలా జీవితాన్ని గడుపుతూ, తన రాక కోసం ఇన్నాళ్ళూ పరితపిస్తున్న, భరతుడి శుష్కించిన శరీరం చూసి విల విల లాడి అతనిని గాఢాలింగనం చేసుకున్నాడు శ్రీ రాముడు. కుశల ప్రశ్నలు వేసి, తమ తల్లుల, అంతఃపుర జనుల, బంధువుల, ప్రజల క్షేమ సమాచారాలు పేరు పేరునా అడిగి తెలుసుకున్నాడు. అక్కడే ఆసీనులైన తన గురువు వశిష్ఠుల వారి పాదాలకు మొక్కి ఆశీర్వచనం అందుకున్నాడు.

ఆ తర్వాత వశిష్ఠుల వారి అధ్వర్యంలో, అందరి రాజుల సమక్షంలో శ్రీ రాముడికి పట్టాభిషేకం ఘనంగా జరిగింది. అయోధ్యలో పూర్వపు వైభవోత్సాహాలు తిరిగి నెలకొన్నాయి. కొంత కాలానికి ఈ సంతోషభరిత కోలాహలం సర్దుమణిగి, ప్రజలు ఎవరి పనుల్లో వాళ్ళు మళ్ళీ నిమగ్నులయ్యారు.

కాలం బలీయమైనది. కాలానికి అందరూ అధీనులే! కాలగమనంలో శరీర ధారులకు మార్పులు తప్పవు. అందులోనూ పద్నాలుగేళ్ళ తర్వాత మనుషులని గుర్తించడం కూడా చాలా కష్టమే. అంతఃపుర స్త్రీలను ఎవరెవరో గుర్తించడం కష్టమయింది మాయా మానుష వేష ధారి శ్రీ రామచంద్రుడికి. సీతమ్మని అడుగుదామా అనుకున్నాడు శ్రీ రాముడు. కానీ తన కుతూహలం తన భార్యకు తెలియడం ఇష్టం లేదు. పైగా, "ఇదేమిటి చోద్యం? పర స్త్రీని కన్నెత్తైనా చూడని ఈయనకి ఇప్పుడీ కుతూహలం ఏమిటి చెప్మా!" అని దవడలు నొక్కుకునే ప్రమాదం ఉంది. ఇంకెవరిని అడుగుదామా అనుకునేంతలో, అక్కడ శత్రుఘ్నుడు ఒంటరిగా కనిపించాడు. "శత్రుఘ్నా! ఇటు రా." అని పిలిచాడు శ్రీ రాముడు. "ఏం అన్నా పిలిచావు" అంటూ దగ్గరికి వచ్చాడు. శ్రీ రాముడు కొంచం తటపటాయిస్తూ "నాకు అంతఃపుర స్త్రీలను ఎవరెవరో పోల్చుకోడం కష్టంగా ఉంది. ఇపుడు వారంతా ఉద్యానంలో విహరిస్తున్నారు. అక్కడ ఉన్న స్త్రీలు ఎవరు ఎవరో చెప్పు" అని అడిగాడు ఉద్యానంలో ఉన్న స్త్రీలను అంతఃపుర గవాక్షం నుండి చూపిస్తూ.

బాల్య కుతూహలంగా అడిగిన ఈ మాటకు శత్రుఘ్నుడికి గురుకులంలో తామంతా ఆడిన ఆటలు, చెప్పుకున్న కబుర్లు గుర్తుకొచ్చాయి. ఒక్క సారిగా కుతూహలంగా "అలాగే" అన్నాడు.






“ఐతే అక్కడ చెలికత్తెతో పాచికలాడుతున్న ఆ సుందరి ఎవరు?” అని అడిగాడు శ్రీ రాముడు.

“ఆమె మాండవి వదిన” అన్నాడు శత్రుఘ్నుడు.

“ఆహా! ఎంతటి నైపుణ్యం! ఎంతటి అణుకువ! ఎంతటి గురుజన విధేయత! మన వృద్ధ మాతలు భర్తృ శోకంతో అల్లాడిపోయారు. వారికి సేవ చేయడానికి నేను లేను, మీ వదిన సీత కూడా పట్టుదలతో నాతో అడవికి వచ్చేసింది. ఆ సమయంలో అంతఃపుర బాధ్యతలను తనపై వేసుకుంది మాండవి. ఎవ్వరికీ ఏ లోటూ లేకుండా నైపుణ్యం గా అంతఃపుర వ్యవహారాలు నడిపింది. మన తల్లులకు, గురుజనులకు వినయ విధేయతలతో సేవ చేసింది. ఈమెపై విశ్వాసంతోనే కాదా సీత అంతఃపురం వదిలి అడవికి రాగలిగింది! నదిగ్రామంలో భరతుడుండి రాజ్య భారాన్ని వహిస్తే, ఇక్కడ ఈమె అంతే దీటుగా అంతఃపుర బాధ్యతలు వహించింది. అందరి మన్ననలు అందుకున్న ఈమె జన్మ ధన్యం కాదా! ఈమెకు నేను ఎంతగానో రుణపడి ఉన్నాను కదా శత్రుఘ్నా” అని శ్రీ రాముడు ఒక్కసారి కళ్ళు మూసుకుని వాత్సల్యంతో నిండుగా దీవించాడు ఆమెను మనస్సులోనే.

అంతదూరంలో చెలికత్తెలతో ఊయలూగుతున్న వనితను చూపిస్తూ “ఆకాశాన్నందుకునేలా ఊయలలూగుతు ఆనందిస్తున్న ఆ ముద్దుగుమ్మ ఎవరు?” అని అడిగాడు శ్రీ రాముడు.

“ఆమె ఊర్మిళ వదిన” అన్నాడు శత్రుఘ్నుడు.

“త్యాగానికి మారుపేరు కదా ఊర్మిళ! తన భర్త అభీష్టానికి అనుగుణంగా తాను దగ్గరలేకున్నా, తన భర్తకు ఏ భార్యా చేయలేని సాయ చేసిన పతివ్రతకదా ఈమె! భర్త నిద్రను తనపైకి ఆవహింపజేసుకుని లక్ష్మణునికి అహర్నిశలు నాకు సేవ చేసే అవకాశాన్ని కలిగించింది. పైగా అతినిద్రా లోలుడి నిద్రను ఊర్మిళ నిద్ర అనే అపవాదాస్పదమైన లోకోక్తికి గురియయ్యింది. పద్నాలుగు సంవత్సరాలు నిద్రాహారాలు మాని బ్రహ్మచర్యం పాటించిన వాడు కాని మేఘనాధుడిని వధించలేడు. కేవలం ఊర్మిళ త్యాగం వల్లనే లక్ష్మణుడికి ఆ అర్హత కలిగింది. కాబట్టి మేఘనాధుడి మరణానికి లక్ష్మణుడు కేవలం నిమిత్త మాత్రుడే అంటే ఏమీ అతిశయోక్తిలేదు. మేఘనాధుడు మరణించకుంటే రావణ సంహారం జరిగేదికాదు. రావణ సంహారం జరగకుంటే సీత దక్కేది కాదు. ఈమె త్యాగం వల్లనే కదా నేను ఈ రోజు అయోధ్యకు విజయుడనై వచ్చాను” అన్నాడు గద్గదంగా రాముడు.

“శత్రుఘ్నా! అందరినీ అలరిస్తూ, ఆదరిస్తూ, చందమామలాంటి ముఖ కవళికతో, ఒక చోటనుంచి మరొకచోటకు మెరుపుతీగలా తిరుగుతూ, అందరితోను ఒకే తరుణంలో మాట్లాడుతోందా అన్నట్టుగా, అందరి అప్యాయతను చూరగొంటున్న ఆ సౌందర్యలతాంగి ఎవరు?” అని అడిగాడు శ్రీ రాముడు కొంటెగా.

“ఆమె నీ ఆఖరి మరదలు” అన్నాడు శత్రుఘ్నుడు శ్రుతకీర్తి అని పేరుచెప్పడానికి బిడియపడి.



“అదృష్టమంటే నా తమ్ముళ్ళు మీదే కదా! మీ భార్యలు ఎంత సౌందర్య రాశులు, ఎంత సుగుణవతులు. ఇంకా మీ వదిన మాటంటావా” అటుగా రాజ మాతలతో ముచ్చట్లాడుతున్న సీతమ్మను చూపిస్తూ “అమెదీ ఒక అందమే? చంచల మైన నడక…” అని మరింకేదో చెప్పబోయే శ్రీ రాముడి మాటకి అడ్డొచ్చి శత్రుఘ్నుడు ఇలా అన్నాడు.

1. ఎర్ర కలువల బోలు మా వదిన సీతమ్మ పాద యుగము
2. ఘల్లు ఘల్లున మ్రోగు మా వదిన సీతమ్మ పాద మంజీరాలు
3. ధగ ధాగా మెరయు మా వదిన సీతమ్మ కాలి మట్టియలు
4. ఉదయ భానునిబోలు మా వదిన సీతమ్మ కాలి పారాణి
5. ముల్లోకములకాశ్రయము మా వదిన సీతమ్మ పాద రజము
6. ధార్మికులకొసగు సద్బుద్ధి మా వదిన సీతమ్మ పాదాల కొలువు
7. అర్ధకామములనిచ్చు మా వదిన సీతమ్మ పాద సేవనము
8. జ్ఞాన వైరాగ్యముల నిచ్చు మా వదిన సీతమ్మ పాదాల శరణు
9. అష్టైశ్వర్యముల నొసగు మా వదిన సీతమ్మ పాదాల పై భక్తి
10. కారణము లేకనే కరుణ సుధ కురియించు మా వదిన సీతమ్మ పాద పద్మములు
11. ముక్కోటి దేవతలు లెక్కింపలేనిది మా వదిన సీతమ్మ పాదాల మహిమ
12. పవన సుతుడాశ్రయించు మా వదిన సీతమ్మ పాద పంకజములు
13. నీ తమ్ము లందరికి శ్రీరామ రక్ష మా వదిన సీతమ్మ పాద దర్శనము
14. ఏ అందమైనా ఏ చందమైనా మా వదిన సీతమ్మ కాలి గోటికి సరిరావు

అని అనేక విధాలుగా సీతమ్మ ఆ జగజ్జనని ఆది లక్ష్మియే అని తెలిసి అనంతమైన ఆమె మహిమలను ఆ ఆది నారాయణుని అవతారమైన శ్రీ రామ చంద్రుడు ముదముతో ఆలకించగా గానం చేయసాగాడు శత్రుఘ్నుడు భక్తి పారవశ్యంతో.





**శ్రీ సీతా రామాభ్యాం నమః**

(రామాయణంలో కొన్ని పాత్రలు ఒక్కొక్క సన్నివేశంలో ప్రవేశించి తర్వాత మళ్ళీ కనిపించవు. అటువంటి పాత్రలే ఊర్మిళ, మాండవి, శ్రుతకీర్తి. వీరు లక్ష్మణ, భారత, శత్రుఘ్నుల భార్యలు. వీరు పరోక్షంగా రామ కార్యానికి వారి నడవడిక ద్వారానే ఎంతగానో సహకరించారు. వారి గొప్ప దానాన్ని శ్రీ రాముడి ద్వారా చెప్పించాలనేదే ఈ ఇతివృత్తంలోని ప్రయత్నం. శ్రీ రాముడు సీతమ్మకు పెట్టిన ఒక్క "వంక కానీ వంక" నెపంగా శత్రుఘ్నుడి చేత సీతమ్మ "ఆది లక్ష్మి" యే అని స్తుతింపజేశాము).

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003




Oliver Hume is one of Australia's most reputable residential property funds and real estate services groups. For over 60 years, we have helped countless owner-occupiers and investors achieve their property and investment goals. Our rigorous property research process takes the guesswork out of buying property. By analysing the history, demographics and emerging trends in the market, we provide you with the knowledge and insight to make the best property investment decisions.

LAND FROM $135,000* AT EYNESBURY!

EXCLUSIVE to Sydney Telugu Members $5,000 off the sale price!

Hurry this offer won't last long,

call Nick today to find out more at 03 9684 8175

email eynesbury@oliverhume.com.au

web www.eynesbury.com.au

TELUGU ASSOCIATION INC SYDNEY

# తెలుగు అసోసియేషన్ సిడ్నీ

## తెలుగు బడి

తెలుఁగ దేల యన్న దేశంబు దెలుఁగేను

తెలుఁగు వల్లభుండఁ తెలుఁగొకండ

యెల్ల నృపులు గొలువ నెరుఁగవే బాసాడి

దేశభాషలందుఁ తెలుఁగు లెస్స

\- శ్రీ కృష్ణదేవరాయ

మీ పిల్లలకు తెలుగు నేర్పించాలనుకుంటున్నారా...

మీకు ఇదే సువర్ణావకాశము ....

సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారిచే నిర్వహించబడుతున్న తెలుగు బడులు ఇప్పుడు మీ అందరి సౌకర్యార్థం నాలుగు సబర్బ్స్ లో నిర్వహించబడుతున్నాయి. ఈ తెలుగు బడులలో మీ పిల్లలకు తెలుగు వ్రాయడం, చదవడం ఆసక్తిదాయకంగా నేర్పుతారు. NSW Federation of Community Language Schools వారి సూచనల అనుసారం, ఇక్కడి పిల్లలకు సులభ రీతిలో తెలుగు నేర్పడానికి వీలుగా ప్రత్యేక పాఠ్యపుస్తకములు రూపొందించి ప్రచురణ చేసారు. ఇవి పిల్లలకు క్లాసు వర్క్ మరియు హోం వర్క్ చేయడంలో ఎంతో సహకరిస్తాయి.

మరిన్ని వివరాల కొరకు ఈమెయిలు ద్వారా teluguschool@sydneytelugu.org లేదా ec@sydneytelugu.org ను సంప్రదించండి.

| | |
|---|---|
| **Darcy Road Public School**<br>98A Darcy Rd, Wentworthville NSW 2145<br>**Teacher: Sri Srinivasa Rao Kandru**<br>✉ drteluguschool@sydneytelugu.org<br>☎ **04 70 528 222** | **Eastwood Public School**<br>Rowe St, Eastwood NSW 2122<br>**Teacher: Smt. Ramani Pillalamarri**<br>✉ ewteluguschool@sydneytelugu.org<br>☎ **04 52 319 548** |
| **Holsworthy Public School**<br>36 Infantry Parade, Holsworthy NSW 2173<br>**Teacher: Smt. Kavitha Nampalli**<br>✉ hwteluguschool@sydneytelugu.org<br>☎ **04 00 848 360** | **Strathfield South Public School**<br>457 Liverpool Road, Strathfield NSW 2135<br>**Teacher: Smt. Deepti Tadimati**<br>✉ ssteluguschool@sydneytelugu.org<br>☎ **04 10 262 212** |

కృషితో నాస్తి

దుర్భిక్షం!



మన మాతృభాష మన

పిల్లలకు నేర్పడానికి

మన వంతు కృషి

మనం చేద్దాం!!!

శ్రీ మల్లిక్ రాచకొండ, కోఆర్డినేటర్ తెలుగు స్కూల్స్

# <u>సంస్కృతం నేర్చుకుందాం</u>

## ॥ మంత్ర పుష్పం ॥

*సేకరణ : నాగజ్యోతి లొల్ల*

This chant is a Vedic extract; a great ancient mantra from Taithreeya Aranyakam of Yajur Veda and is normally sung and recited in a chorus after performing any Pooja (worship) or Yagna. This Sanskrit mantra is impregnated with the sum total of Gayatri Hrdayam and Gayatri upanishat. The sounds of this powerful mantra connect you to your inner being. It is said that the seven main energy centres, Muladhara chakra (also known as root chakra) at the tip of the Sacral region at the back, the Svadhistana located, opposite to spleen along the Spinal cord and the third Manipura Chakra at the navel region and the 4th Anahata at the heart Centre and the 5th Visuddha at the throat region and the 6th Ajna Chakra also known as the third eye) between the eyebrows, the 7$^{th}$ Sahasrara at the head centre got their sacred vibrations from the seven planets and there is turn from the Saptarsimandala.
These mystic sounds of the mantra when properly meditated unlock the Seven Cosmic Centres(Nodes) and establish a direct connection with lord Narayana.

**Mantra Pushpam lyrics and Meaning:**


యో'ఽపాం పుష్పం వేద' పుష్ప'వాన్ ప్రజావా"న్ పశుమాన్ భ'వతి | చంద్రమా వా అపాం పుష్పమ్" | పుష్ప'వాన్ ప్రజావా"న్ పశుమాన్ భ'వతి | య ఏవం వేద' | యోఽపామాయత'నం వేద' | ఆయతన'వాన్ భవతి |

He who understands the flowers of water,
He becomes the possessor of flowers, children and cattle.
Moon is the flower of the water,
He who understands this fact,
He becomes the possessor of flowers, children and cattle.
He who knows the source of water,
Becomes established in himself

అగ్నిర్వా అపామాయత'నమ్ | ఆయత'నవాన్ భవతి | యో"గ్నేరాయత'నం వేద' | ఆయత'నవాన్ భవతి | ఆపోవా అగ్నేరాయత'నమ్ | ఆయత'నవాన్ భవతి | య ఏవం వేద' | యో'ఽపామాయత'నం వేద' | ఆయత'నవాన్ భవతి |

Fire is the source of water,
He who knows this,
Becomes established in himself,
Water is the source of fire,
He who knows this,
Becomes established in himself.
He who knows the source of water,
Becomes established in himself

To be Continued in next issue ...



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## మే 2017

Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Daylight Saving Time (AEDT)

**May 2017**

**Sri Hevalambhi Vaisakha**
**Su Shashti to Jyestha Su Shashti**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam P – Purva U – Uttara R – Raahu Kaalam Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals**<br>10 – Buddha Purnima<br>11- Sankara Jayanthi | **7**<br>Su Ekadasi 0:55<br>Uttara 12:15<br>Va 21:20 to 23: 4 | **14**<br>Ba Thadiya 14:40<br>Jyesta 3:40<br>Varjyam Nil | **21**<br>Ba Dasami 21: 7<br>P.Bhadra 15:40<br>Varjyam Nil | **28**<br>Su Thadiya 18:34<br>Arudra 20: 5<br>Va 6:12 to 7:37 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **1**<br>Su Panchami 5:18<br>Arudra 11: 8<br>Va 22:26 to 23:56 | **8**<br>Su Dwadasi 2: 5<br>Hasta 14:11<br>Va 22:59 to 0:44 | **15**<br>Ba Chavithi 17: 1<br>Moola 6:34<br>Va 4:46 to 6:34<br>Va 17:19 to 19: 7 | **22**<br>Ba Ekadasi 19: 6<br>U.Bhadra 14:40<br>Va 0:52 to 2:24 | **29**<br>Su Chavithi 15:38<br>Punarvasu 17:56<br>Va 7: 0 to 8:28 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **2**<br>Su Shasti 2:59<br>Punarvasu 9:43<br>Va 17:30 to 19: 4 | **9**<br>Su Triodasi 3:43<br>Chitra 16:34<br>Va 22:45 to 0:31 | **16**<br>Ba Panchami 19:12<br>P.Ashadha 9:27<br>Va 18:17 to 20: 2 | **23**<br>Ba Dwadasi 16:27<br>Revathi 12:52<br>Va 1:46 to 3:15 | **30**<br>Su Panchami 13:12<br>Pushyami 16:31<br>Va 1:28 to 2:58 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **3**<br>Su Sapthami 1:15<br>Pushyami 9: 4<br>Va 21:48 to 23:24 | **10**<br>Su Chaturdasi 5:28<br>Swathi 19: 4<br>Varjyam Nil | **17**<br>Ba Shasti 21: 1<br>U.Ashadha 11:55<br>Va 16:15 to 17:59 | **24**<br>Ba Triodasi 13:10<br>Aswini 10:28<br>Va 6:52 to 8:18<br>Va 18:58 to 20:23 | **31**<br>Su Shasti 11:38<br>Aslesha 15:43<br>Va 4:54 to 6:27 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **4**<br>Su Astami 0:15 Su Navami 23:51<br>Aslesha 8:57<br>Va 21:13 to 22:51 | **●11**<br>Su Poornima 7:35<br>Visakha 21:46<br>Va 1:18 to 3: 5 | **18**<br>Ba Sapthami 22:12<br>Sravanam 13:55<br>Va 18: 9 to 19:51 | **25**<br>Ba Chaturdasi 9:31<br>Bharani 7:44<br>Va 18:12 to 19:36 | |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **5**<br>Su Dasami Full<br>Makha 9:29<br>Va 17:53 to 19:34 | **12**<br>Ba Padyami 9:51<br>Anuradha Full<br>Va 2:16 to 4: 3 | **19**<br>Ba Astami 22:37<br>Dhanista 15:22<br>Va 22:45 to 0:23 | **●26**<br>**Jyestam**<br>Ba Amavasya 5:39<br>Kruthika 4:40<br>Va 18:36 to 20: 0 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:30 17:13<br>8 6:35 17:07<br>15 6:40 17:01<br>22 6:45 16:57<br>29 6::50 16:54 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **6**<br>Su Dasami 0: 9<br>Pubba 10:41<br>Va 18:21 to 20: 3 | **13**<br>Ba Vidiya 12:14<br>Anuradha 0:45<br>Va 7: 1 to 8:49 | **20**<br>Ba Navami 22:22<br>Satabhisham 15:56<br>Va 22:16 to 23:51 | **27**<br>Su Padyami 1:46<br>Su Vidiya 22: 1<br>Rohini 1:34<br>Mrugasira 22:43<br>Va 6:30 to 7:55 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:01 17:32<br>8 7:08 17:24<br>15 7:14 17:18<br>22 7:19 17:13<br>29 7:25 17:09 |

sruthi smruthi purananam aalayam karunalayam |
namami bhagavadpada sankaram loka sankaram ||

# Apex Dental Centre

Gentle, caring, quality dentistry



FREE Initial Consultation*

- ✓ General & preventative care
- ✓ Complete family care
- ✓ Cosmetic dentistry
- ✓ Gum disease and bad breath
- ✓ Crowns & Bridges
- ✓ Implants
- ✓ Full and partial dentures

* For non health fund members and no gap for health fund members.

*We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists*

## FOUR CONVENIENT LOCATIONS

| BAULKHAM HILLS | LIVERPOOL | QUAKERS HILL | WENTWORTHVILLE |
|---|---|---|---|
| Suite 110, 10 Century Cct | Suite 4,61 Moore St | 206 Farnham Rd | 31/15-17 Lane St |
| Tel: 8850 4525 | Tel: 9602 7815 | Tel: 9626 5553 | Tel: 98964949 |

CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL

www.apexdentalcentre.com.au

WESTMEAD DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

## GENERAL PRACTICE

Telugu and Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

